నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 40 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 18-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

భక్తితోడ నరులు భగవానుని నమ్ము
దీవెనలునిచ్చు భవ్యముగను
ధరణి జనుల నమ్ము ధైర్యముండ వలెను
పిరికితనముగున్న విలువలేదు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.





# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణే మాకు ముఖ్యం: ప్రధాని మోదీ
- హర్మూజ్ ఆంక్షల తొలగింపు ప్రపంచానికి అత్యంత అవసరం
- జీ7 సదస్సులో ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ
- పశ్చిమాసియాలో శాంతికి ట్రంప్ చేసిన కృషిపై మోదీ ప్రశంసలు
- భారత్, అమెరికాల మధ్య త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం
- మోదీ నాకు అత్యంత ఆప్తమిత్రుడు, చాలా గట్టి మనిషి: ట్రంప్
- అమెరికాలో భారత్ భారీ పెట్టుబడులు: సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్

2 లో

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రస్తావించిన మోదీ, ప్రపంచ సముద్రాల్లో సేవలందిస్తున్న భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశాలపై ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## టెలిగ్రామ్ యాప్ నిషేధం.. బుర్రతక్కువ పని!

- కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్
- పేపర్ లీకులను నిరోధించడంలో ప్రభుత్వం విఫలం
- దొంగలను వదిలేసి, బాధితుల తలుపులకు తాళం వేస్తారా?
- లక్షలాది విద్యార్థుల నోట్స్, టెస్ట్ సిరీస్‌లకు ఆటంకం
- రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?: కేజ్రీవాల్ ప్రశ్న
- కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టుకు టెలిగ్రామ్

2



## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి.. రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు.నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు

-మిగతా 2 లో

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు
- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- కుల వ్యవస్థ నిర్మూలనకే 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు'
- గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించింది
- 2034 ఒలింపిక్సే లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- మెస్సి డ్రగ్స్ ముఠా లీడర్ కాదు.. గొప్ప క్రీడాకారుడు
- విద్యార్థుల కిట్ల టెండర్లపై ఆరోపణలు అర్థరహితం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



రంగారెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్,

-మిగతా 2 లో

విద్య అనేది ఖర్చు కాదు.. జీవిత మార్పునకు పెట్టుబడి





## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

2



## బంగ్లాదేశ్‌లో భారీ రాముడి విగ్రహం ఏర్పాటు..

- ఇస్లామిక్ సంస్థల హెచ్చరికలతో నిలిచిన నిర్మాణం
- రూ.15 కోట్లతో 81 అడుగుల భారీ విగ్రహ ప్రాజెక్ట్
- నిర్మాణం పూర్తి చేయాలని హిందూ సంఘాల డిమాండ్
- ప్రధాని తారిఖ్ రెహమాన్ వైఖరిపై తీవ్ర నిరసనలు

2

## ఎల్‌నినో ప్రభావంతో మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు



- నైరుతి ప్రవేశించినా కురియని చినుకులు
- మరో వారం పాటు ఇదే పరిస్థితి ఉంటుందన్న ఐఎండీ
- తెలంగాణలో నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు
- నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నా బలహీనంగానే వర్షపాతం
- ఖరీఫ్ సీజన్‌పై ఎల్ నినో ప్రభావం: అప్రమత్తమైన కేంద్రం
- 9-10 రాష్ట్రాల అధికారులతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమీక్ష
- వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో అత్యవసర ప్రణాళికల సిద్ధం

2 లో

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్..

- అనారోగ్యంతో ఉన్న అభిమాని పరామర్శ
- వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సాయం
- భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమ, తిరుమల వస్త్రాల అందజేత



వరంగల్,జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు.

-మిగతా 2 లో



## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

కరీంనగర్,జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

-మిగతా 2 లో



## పుల్వామా తరహాలో మరో దాడికి కుట్ర..

- ఢిల్లీ పోలీసుల చేతికి చిక్కిన ఏడుగురు ఉగ్రవాదులు
- రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టి సైనికులపై నిఘా
- దేశీ నంబర్ల ఓటీపీలు విదేశాలకు అక్రమ రవాణా
- పోలీసుల కళ్లుగప్పేందుకు నగదు రూపంలోనే లావాదేవీలు

న్యూఢిల్లీ పాకిస్థాన్ గూఢచారి సంస్థ అయిన ఐఎస్ఐ మద్దతుతో భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్జాతీయ ఉగ్రముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఆరుగురు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. గాజియాబాద్‌లో అరెస్టయిన ఆరుగురిలో నలుగురు గతంలో పుల్వామా ప్రాంతాన్ని సందర్శించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి సున్నితమైన సమాచారాన్ని పాక్‌కు పంపినట్లు అనుమానిస్తున్నారు. పుల్వామా తరహాలో మరో పెద్ద దాడికి పాక్ ప్లాన్ చేస్తోందనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

-మిగతా 2 లో

# కూటమి విజయాలను ప్రతిగడపకు చేర్చాలి

మంత్రి నుంచి బూత్ స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ జనంలోకి వెళ్ళాల్సిందే

- ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు ప్రతిగడప వెళ్లి చేసిన మంచిని చెబుదాం
- సర్ ప్రక్రియలో ఒక్కఓటు కూడా పోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులదే
- టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో యువనేత మంత్రి నారా లోకేష్



అమరావతి జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ప్రతిగడప వెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత పార్టీ కేడర్ పై ఉందని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయం నుంచి టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 25 నుంచి ఆగస్టు 10 తేదీ వరకు 45 రోజులపాటు ఎంపీ, ఎమ్మెల్యేల నుంచి బూత్ స్థాయి వరకు నాయకులంతా రాష్ట్రంలోని ప్రతిగడపు వెళ్లి చేసిన మంచిని చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు

-మిగతా 2 లో

## టెలిగ్రామ్ యాప్ నిషేధం.. బుర్రతక్కువ పని!

**-కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్**
**-పేపర్ లీకులను నిరోధించడంలో ప్రభుత్వం విఫలం**
**-దొంగలను వదిలేసి, బాధితుల తలుపులకు తాళం వేస్తారా?**
**-లక్షలాది విద్యార్థుల నోట్స్, టెస్ట్ సిరీస్‌లకు ఆటంకం**
**-రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?: కేజ్రీవాల్ ప్రశ్న**
**-కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టుకు టెలిగ్రామ్**



న్యూఢిల్లీ
నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగించుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

**ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు**
**అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్**
**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,
సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. సందర్భంగా కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశంలో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మొదటి తరువాయి

నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది.రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆయా పంటలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.

## ఇస్లాం సంస్థల హెచ్చరికలతో నిలిచిపోయిన నిర్మాణం



న్యూఢిల్లీ,
బంగ్లాదేశ్‌లో ఏర్పాటు కానున్న రాముడి విగ్రహం అక్కడ ఉద్రిక్తతలకు దారితీస్తోంది. దాదాపు 80 శాతం పూర్తైన విగ్రహ నిర్మాణం ప్రభుత్వ నిషేధం కారణంగా కొంతకాలంగా నిలిచిపోయింది. విగ్రహ ఏర్పాటును బంగ్లాలోని అతివాద ముస్లిం సంఘాలు వ్యతిరేకిస్తుండటమే ఇందుకు కారణం. బంగ్లాదేశ్‌లోని ఉత్తర గైబంధ జిల్లాలోని పలాష్బరి దేవాలయ సమీపంలో 81 అడుగుల రాముడి విగ్రహాన్ని అక్కడి హిందువులు ఏర్పాటు చేస్తున్నారు. రాముడి విగ్రహంతోపాటు 50 అడుగుల కృష్ణుడి విగ్రహం, 30 అడుగుల శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఇందుకోసం 220 మిలియన్ టాకాలు (రూ.15.కోట్లు) ఖర్చు కానుంది. ఇందులో రాముడి విగ్రహం నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తైంది. ఈ విగ్రహం ఆవిష్కరిస్తే.. బంగ్లాదేశ్‌లోనే అతిపెద్ద రాముడి విగ్రహం అవుతుంది. అయితే, ఈ విగ్రహ ఏర్పాటును బంగ్లాలోని రాడికల్ ముస్లిం సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ విగ్రహాన్ని తొలగించాలని అక్కడి మతపెద్దలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. కొందరు విగ్రహాన్ని అపవిత్రం చేసే పనులు చేశారు. దీంతో స్థానిక ప్రభుత్వం ఈ విగ్రహ ఏర్పాటును నిషేధించింది. అయితే, ఇలా విగ్రహ నిర్మాణాన్ని ఆపడాన్ని బంగ్లాదేశ్‌లోని హిందూ సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. దీన్ని నిరసిస్తూ హిందూ సంఘాలు ఇటీవల ఆందోళన చేశాయి. ఢాకా యూనివర్సిటీలో ఇటీవల హిందూ విద్యార్థులు నిరసన చేపట్టారు. రాముడి విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

మొదటి తరువాయి

కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# హార్మ్యూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

**-హార్ముజ్ జలసంధిపై ఆంక్షలు ఉండరాదు!**
**-భారత నావికుల రక్షణే మాకు ముఖ్యం: ప్రధాని మోదీ**
**-హార్ముజ్ ఆంక్షల తొలగింపు ప్రపంచానికి అత్యంత అవసరం-**
**- జీ7 సదస్సులో ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ**
**-పశ్చిమాసియాలో శాంతికి ట్రంప్ చేసిన కృషిపై మోదీ ప్రశంసలు**
**- భారత్, అమెరికాల మధ్య త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం**
**- మోదీ నాకు అత్యంత ఆప్తమిత్రుడు, చాలా గట్టి మనిషి: ట్రంప్**
**- అమెరికాలో భారత్ భారీ పెట్టుబడులు: సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్**




ప్యారిస్
హార్మ్యూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హార్మ్యూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోడీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హార్ముజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా-భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోడీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

మొదటి తరువాయి

లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ కిట్లు అందించేందుకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించినప్పటికీ.. కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉన్నత విద్యావంతులు కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా తరహాలో మరో దాడికి కుట్ర..

మొదటి తరువాయి

ఈ ముఠా ఢిల్లీ నుంచి జమ్మూ వరకు గల ప్రముఖ రైల్వే స్టేషన్ల వద్ద సోలార్ సంబంధిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేసి భారత సైనికుల కదలికలను గుర్తించేందుకు యత్నించినట్టు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే వీరు ఢిల్లీలోని కాంట్, హరియాణాలోని సోనిపట్ రైల్వే స్టేషన్ల వద్ద అలాంటి కెమెరాలను అమర్చినట్టు గుర్తించారు. దర్యాప్తులో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. భారతీయ ఫోన్ నంబర్లకు వచ్చే ఓటీపీలను విదేశీయులకు పంపిస్తూ వాట్సాప్, సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహించుకునేందుకు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు రూ.500 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. సిమ్ కార్డుల చోరీ, గతంలోనే యాక్టివేట్ చేసిన సిమ్‌లను కొనుగోలు చేయడం వంటివి వినియోగించినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీలనూ తమ సొంత అకౌంట్ల ద్వారా కాకుండా జనసేవా కేంద్రాలు, స్థానిక దుకాణాల ద్వారా నగదు రూపంలో స్వీకరించి పోలీసుల కళ్లుగప్పేందుకు యత్నించినట్టు అధికారులు తేల్చారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపైనా విచారణ కొనసాగుతోందని, దేశ భద్రతకు ముప్పుగా మారే ఇలాంటి నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## కూటమి విజయాలను ప్రతిగడపకు చేర్చాలి

మొదటి తరువాయి

ప్రజలకు తెలిసేలా ప్రతి ఇంటికి కరపత్రాలు, బుక్ లెట్లు అందించాలన్నారు. కూటమిలోని జనసేన, బీజేపీ కేడర్ ను కలుపుకొని వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇది అధినేత చంద్రబాబు ఆదేశంగా ఆయన చెప్పారు. చంద్రబాబునాయుడు అభివృద్ధి బ్రాండ్ అంబాసిడర్, దీంతోపాటు గత రెండేళ్లలో పెద్దఎత్తున చేపట్టిన సంక్షేమాన్ని జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్ పై ఉందన్నారు. తల్లి వందనం, దీపం - 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, దేశంలో మరేప్రాంతంలో లేనివిధంగా రూ.4వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ఆటో డ్రైవర్ల సేవలు, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని అన్నారు. చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే మనం చేసిన కష్టం బూడిదలో పోసిన పన్నీరులానే మిగిలిపోతుందని తెలిపారు. 2014-19 నడుమ చేసిన మంచిపనులను చెప్పుకోలేకపోవడం, ప్రత్యర్థుల విషప్రచారం వల్లే ఓటమి పాలయ్యామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ప్రతిగడపు వెళ్లాలని తెలిపారు. ఈనెల 20వతేదీ వరకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభలు నిర్వహించి కూటమి ప్రభుత్వ విజయాలపై ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ప్రతి కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలి, దీనిపై ఇప్పటికే కేడర్ కు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు బీఎల్ ఏలను కూడా నియమించమని తెలిపారు. ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులదేనని స్పష్టం చేశారు. శాసనసభ్యులు బీఎల్ ఏలతో టచ్ లో ఉండి, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలి, ఎక్కడైనా సమస్య తీవ్రంగా ఉంటే పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓటర్ వెరిఫికేషన్ సెల్ ను సంప్రదించాలని లోకేష్ చెప్పారు.

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్..

మొదటి తరువాయి

నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు. భద్రకాళి ఆలయంలో పూజ చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను నిరంజన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి దగ్గరికి చేరుకున్నారు. కాగా, నిరంజన్‌కు చిన్నప్పటి నుంచి పవన్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అతడు తన అభిమాన హీరో పవన్ కళ్యాణ్‌ను కలవాలన్న కోరికను కుటుంబసభ్యులతో వెలిబుచ్చాడు. ఈ విషయం పవన్ వరకు వెళ్లింది. ఆయన తన అభిమాని కోసం హనుమకొండకు వచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన అభిమానిని కలిశారు. అతడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడు తనకు అభిమాని అని, తనను కలవాలన్న అతడి ఆకాంక్షను తెలుసుకున్న పవన్.. ఉదయం నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చాలని భావించాను. ఈరోజు హనుమకొండలోని అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడి అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్‌ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ
ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. తెలంగాణలో వచ్చే నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి రుతుపవనాలు దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నప్పటికీ కనీసం మరో వారం రోజులపాటు విస్తృతమైన వర్షపాతం తక్కువగానే ఉండే అవకాశం ఉంది. జూన్ 23 ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపడటం ప్రారంభమయ్యే వరకు వర్షాలు అంతంత మాత్రంగానే ఉంటాయని వాతావరణ పరిస్థితులు సూచిస్తున్నాయి. భారత్‌లోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో రుతుపవనాల కదలిక సాంకేతికంగా కొనసాగుతున్నప్పటికీ వర్షాలను కురిపించే ఆ వ్యవస్థ అసాధారణంగా బలహీనంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూన్ 21 మధ్య రుతు పవనాల కార్యకలాపాలు పెద్దగా చురుకుగా ఉండకపోవచ్చని అంచనా. దీనివల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పడిన వర్షపాత లోటు మరింత కొనసాగే అవకాశం ఉంది. రానున్న వారంలో విస్తృతమైన రుతుపవన వర్షాలకు బదులుగా ప్రధానంగా దక్షిణ భారతదేశంలో స్థానిక ఉరుములతో కూడిన వర్షాల ద్వారానే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దు ప్రాంతాలు, అలాగే తూర్పు కనుమల్లో తరచుగా ఉరుములతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు, మెరుపులు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉంది. ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 9-10 రాష్ట్రాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని.. ఆ రాష్ట్రాల్లోని జిల్లా అధికారులు, వ్యవసాయ సంస్థలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు.

## ఘనంగా బెల్లాల పోచమ్మ బోనాలు



**నిర్మల్, జూన్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఖానాపూర్ మండలం బాదం కుర్తి గ్రామంలో బెల్లాల పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రోహిత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శనిగారపు శ్రవణ్ కుమార్, గ్రామ పెద్దలు మాసుల లక్ష్మీరాజం, బండి బుచ్చన్న, బండి లింగన్నతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, ఉత్సాహ వాతావరణంలో పోచమ్మ బోనాలు విజయవంతంగా జరిగాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ



**ఖానాపూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు, ఎస్సీ మండల విద్యాధికారి సంధ్యారాణి తెలిపారు. అలాగే గాంధీనగర్ 11వ వార్డులోని రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు గంగాధర్, గేయలత ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నం రాజు రా సత్యం పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, దుస్తులు, సీఎం కిట్స్ అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజు వదిలి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్చితే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉచిత సదుపాయాలతో విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్



**తిమ్మాపూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేణికుంట జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, తరగతి గదుల పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, సదుపాయాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిడ్ డే మీల్స్‌లో ప్రభుత్వ నిబంధనలు పాటించి, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, కనపర్తి చంద్రశేఖర్, తమ్మన్నవేణి శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాల నిర్వహణలో మెరుగుదలలు అవసరమని అసిస్టెంట్ కలెక్టర్ సూచించారు.

## ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఉచిత కుట్టుమిషన్ శిబిరం



**గంగాధర, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నలుమాచు మనోహర్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిబిరం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చిన మొదటి బ్యాచ్‌లో 10 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని, త్వరలో రెండో బ్యాచ్ ప్రారంభించనున్నామని తెలిపారు. సేవాభావంతో గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజేశం, గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జెల శంకర్, గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు, కుట్టుమిషన్ ట్రైనర్ తమ్మనవేణి కవిత తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఉచిత కుట్టుమిషన్ శిబిరం ప్రారంభమైంది.

## వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- డిప్యూటీ మేయర్ సునీల్ రావు**




**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరంలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. కొండ సత్యలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 304, రీజియన్ 12 ఆధ్వర్యంలో జరిగిన రెండవ కేబినెట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తమ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం వాకర్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నిధులు సమకూర్చి, అంబేడ్కర్ స్టేడియం ఆవరణలో స్థలం కేటాయించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ భవనం రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ స్కూలు బస్సులను అడ్డుకున్న గ్రామ పాలకవర్గం



**పాలకుర్తి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రైవేట్ పాఠశాల బస్సులను అడ్డుకుంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాఠశాలను నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో బస్సులను ఆపి విద్యార్థులను దింపి తిరిగి పంపించారు. ప్రైవేట్ స్కూళ్లు అధిక ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులపై భారాన్ని మోపుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందిస్తున్నారని పాలకవర్గం పేర్కొంది. పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపకుంటే ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో గ్రామ పాలకవర్గం చర్యలు తీసుకుంది.

## వీధి దీపాల ఏర్పాటు



**పాలకుర్తి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల ఆజిమల్లు మంగళవారం వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఎల్లమ్మ దేవాలయం వరకు చీకట్లో ప్రయాణికులు, కార్మికులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి, విద్యుత్ శాఖ ఏఈ మానాల ప్రసాద్‌ను సంప్రదించి వైర్లు ఏర్పాటు చేయించి దీపాలను బిగించారు. దీంతో దారివెంట వెలుగులు విరజిమ్మడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే ఎల్లమ్మ దేవాలయం నుండి తెలుగు మీడియం వరకు కూడా దీపాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మానాల ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ కాసుల కిరణ్, లైన్ మెన్ మోతీలాల్, అసిస్టెంట్ లైన్ మెన్ కిరణ్, సంతోష్, శ్రీకాంత్ సహకరించారు. ప్రజల సౌకర్యార్థం వీధి దీపాల ఏర్పాటు చేసి సర్పంచ్ తిరుమల ప్రశంసలు అందుకున్నారు.

## ఇంటర్ విద్యార్థులపై పుస్తకాల భారం



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులపై కార్పొరేట్ కాలేజీలు ఒకేసారి రెండు సంవత్సరాల పుస్తకాలు కొనాలని ఒత్తిడి చేయడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ డీసీసీ సెక్రటరీ, 55వ డివిజన్ అధ్యక్షుడు జెల్లోజీ శ్రీనివాస్ పటేల్ తీవ్రంగా విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చి పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్న కాలేజీల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును బందీగా పెట్టి రెండు సంవత్సరాల పుస్తకాలు ఒకేసారి కొనిపించడం పచ్చి దోపిడీ అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, విద్య సేవగా ఉండాలని, వ్యాపారంగా మారకూడదని ఆయన డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. విద్య హక్కు... దోపిడీ కాదు అని శ్రీనివాస్ పటేల్ హెచ్చరించారు.

## పల్లె మహిళా జీవనోపాధి కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు డీఆర్‌డీఓ



**హుస్నాబాద్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్లస్టర్‌లో సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా ఏర్పాటు చేసిన పల్లె మహిళా జీవనోపాధి కేంద్రాన్ని అదనపు డీఆర్‌డీఓ రోనాల్డ్ సుధీర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ నవీన్ మాట్లాడుతూ కేంద్రంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు తక్కువ అద్దెకు అందుబాటులో ఉంటాయని, వాటిని వినియోగించి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, ఎంపీడీవో సురేష్, జేపీఈ సుధా, డీపీఎం వాసుదేవ్, ఏపీఎం తిరుపతి, సర్పంచ్ సంపత్ కుమార్, రాజేశ్వరి తిరుపతి, జవహర్, ఏఓ పూజ, ఏఈఓ సంగీత, ఎంఎస్ అధ్యక్షురాలు శ్రీలత, సీసీలు భిక్షపతి, రాజు, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు వాణి, శారద, భారతి, విఓఏలు సుదర్శన్, సునీత, నిర్మల తదితరులు పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు పరికరాలు అందించే కేంద్రం ప్రారంభమైంది.

## 19వ డివిజన్‌లో మేయర్ పర్యటన



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేకుర్తి 19వ డివిజన్‌లో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ సుధగోని మాధవి, కృష్ణ గౌడ్‌లతో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటికి మున్సిపల్ మంచి నీరు అందించడమే లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. నీటి సరఫరా వివరాలను వాటర్ డీఈ వెంకటేశ్వర్లుతో తెలుసుకుని, మంచి నీటి బావి పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని వర్క్ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, వాటర్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఇంటికి నీరు అందించడమే మా లక్ష్యం అని మేయర్ స్పష్టం చేశారు.

## ఆత్మరక్షణకు కరాటే ఒక కవచం

**- ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు**



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టడానికి మరియు ధైర్యంగా ముందడుగు వేయడానికి కరాటే ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని ఆమనగల్లు ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో కరాటే మాస్టర్ జగదీశ్వర్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న బూరుగుపల్లి రాజేశ్వరి మహేష్ దంపతుల కుమారుడు సాయి రిత్విక్ విద్యార్థికి మెమెంటో, బెల్టు, సర్టిఫికెట్లు అందించి మాట్లాడారు. నేటి తరం పిల్లలు ఇళ్లకే పరిమితమై మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారి తమ అమూల్యమైన కాలాన్ని, ఆరోగ్యాన్ని వృథా చేసుకోకూడదని, మార్షల్ ఆర్ట్స్ వంటి శారీరక క్రీడల్లో రాణించాలని హితవు పలికారు. ఈ శిబిరంలో నేర్చుకున్న విద్యతోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి ఆమనగల్లు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఐ కోటేశ్వరరావు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము తదితరులు ఉన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం



**మానకొండూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఖాదర్‌గూడెం గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన తెలంగాణ సంస్కృతిలో భాగమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు ఐకమత్యంతో పనిచేయాలని, యువత మంచి మార్గంలో నడుస్తూ గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, గ్రామ సర్పంచ్ కనవేణి అక్షయ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సంటి చంద్రయ్య, పార్టీ నాయకులు కోండ్ర సురేశ్, కనకం కుమార్, జిల్లెల చంద్రయ్య, వంగ పెద్ద రాయమల్లు, ఆకునూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్‌లో చేరిన కమలం కార్యకర్తలు



**మానకొండూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీజేపీ మత రాజకీయాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, అభివృద్ధి--సంక్షేమం కోసం ప్రజలు కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్ల సంపత్, ఉప సర్పంచ్ వెంకటేశ్, పార్టీ నాయకులు రాజయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన కమలం కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# హరీష్ రావుపై మంత్రుల కౌంటర్



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా టెండర్లు జరుగుతున్నాయని, 2000 కోట్ల స్కాం జరిగిందని చెప్పడం అసత్యమని అన్నారు. బలహీన వర్గాల మంత్రులపై అవహేళన చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు. మీరు నిరూపిస్తే మేము దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మొత్తం 1140 కోట్ల సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ జరిగిందని, 2000 కోట్ల స్కాం ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఆన్లైన్ ద్వారా దేశవ్యాప్తంగా ఎవరైనా టెండర్లలో పాల్గొనే విధంగా ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. మీ హయంలో ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు కొత్త భవనాలు ఏర్పాటు చేయలేదు. మీరు నిరూపిస్తే మేము ముగ్గురం రాజీనామా చేయడానికి సిద్ధం అని స్పష్టం చేశారు. సంక్షేమ శాఖల్లో అవినీతి ఆరోపణలు నిరాధారమని, నిరూపిస్తే రాజీనామా చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో రూ.70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. మంగపేట, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో మహిళా సంఘ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులను ప్రారంభించారు. మహిళల ఆర్థిక--సామాజిక వికాసం, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బూరుగుపల్లి గ్రామంలో వన మహోత్సవంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి 2000 ఈత మొక్కలు నాటారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రాము, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి మహేందర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి అండగా ఉంటానని, అభివృద్ధి పనులతో చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెడతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు.

# సోలార్ ప్లాంట్ ద్వారా ఆదాయం పొందే అవకాశం

**- బండి సంజయ్**



**గంగాధర, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సహకార సంఘాలు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే ఏటా రూ.50 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చొప్పదండిలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ, 1 మెగావాట్ సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రూ.3.80 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో 3.40 కోట్లు నాబార్డు రుణంగా ఇస్తుందని చెప్పారు. సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే వడ్డీ 1 శాతానికి తగ్గుతుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు సోలార్ ప్లాంట్లు మాత్రమే ఉన్నాయని, అందులో ఒకటి చొప్పదండిలో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. వ్యక్తిగతంగా పెట్టుకోవాలనుకుంటే 9 శాతం వడ్డీతో రుణం లభిస్తుందని, సక్రమంగా చెల్లిస్తే 3 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. జన ఔషధి కేంద్రాలను సందర్శించిన ఆయన తక్కువ ధరలో మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సహకార సంఘాలు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయం సమకూర్చుకోవాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలకు పిలుపు




**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. స్థానిక సంఘ కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత మూడు సంవత్సరాల పోరాటాలను సమీక్షిస్తూ, భవిష్యత్ ఉద్యమాల ప్రణాళికలను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జూన్ 20--22 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు మహాసభలు జరుగుతాయని, ప్రారంభ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరుకానున్నారని చెప్పారు. తదుపరి సమావేశాల్లో తమ్మినేని వీరభద్రం, శివదాసన్, బి. వెంకట్ వంటి జాతీయ నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారని వివరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు రైతులు, కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, పెట్రోల్--గ్యాస్ ధరల పెంపు, కార్మికులకు నష్టం చేసే చట్టాలపై దేశవ్యాప్త ఉద్యమం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని నాయకులు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రులు



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులతో ముచ్చటించారు. మహిళలకు ఉచిత ప్రయాణం, కొత్త బస్సుల కొనుగోలు, కొత్త రూట్లలో సేవలు ప్రారంభించడం వంటి చర్యలతో ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్మిక సంఘాల ఎన్నికలు పూర్తికాగానే విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్, మిల్క్ పథకం, ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించామని, మహిళలు నెలకు 2--3 వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తున్నదని వివరించారు. జూన్ 21న నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు హాల్ టికెట్ ఆధారంగా ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో ఆర్టీసీ దేశంలోనే నెంబర్ వన్ ప్రజా రవాణాగా నిలుస్తుందని మంత్రి ప్రభాకర్ అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- అడిచర్ల రాజు**



**మానకొండూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు, జిల్లా కన్వీనర్ ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. వ ా న కొ ం డ ూ ర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ప్రబారి మియాపూర్ లక్ష్మణాచారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీజేపీ బలోపేతం కోసం పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. చెట్లు నాటడం, ప్రకృతి వ్యవసాయ పరిశోధన ద్వారా రైతులకు లాభాలు చేకూర్చే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు గోరిశెట్టి రమేష్, అంబటి స్వామి, వెంగల ప్రవీణ్, నెట్టు అంజయ్య, బీజేపీ నాయకులు దూలం కిరణ్, టంగుడు రాజ్ కుమార్, విష్ణువర్ధన్, నందగిరి బలరాం, పుట్టాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర పథకాలపై ప్రజలలో అవగాహన పెంచితేనే పార్టీ బలపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో మేయర్ పర్యవేక్షణ



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బుధవారం 22, 33, 41, 50వ డివిజన్లలో ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించి, వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రత కీలకమని, అందరూ సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, నాంపల్లి రేణుక శ్రీనివాస్, హీనా ఆఫ్రిన్, ఏపీపీ చంద్ర, కో-ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని మేయర్ స్పష్టం చేశారు.

# నూతన ఎస్సీ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నూతన ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, హాస్టల్ వసతులు లేక పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న హాస్టళ్లలో గదులు సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మూసివేసిన ప్రీ–మెట్రిక్ హాస్టల్ భవనాలను పోస్ట్–మెట్రిక్ హాస్టళ్లుగా మార్చి రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొత్త హాస్టళ్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందించకపోతే నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఇషాక్, సహాయ కార్యదర్శి ఆకాష్, నాయకులు సందేశ్, సాయి, సంజన తదితరులు పాల్గొన్నారు. పేద విద్యార్థుల కోసం తక్షణమే కొత్త హాస్టళ్లు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

# హరీష్ రావుపై వ్యాఖ్యలపై నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో అన్నీ స్కాంలే జరిగాయని, అలాంటి అనుభవం ఉన్న హరీష్ రావుకు అందరూ అలాగే కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని, అవి ఓర్వలేక హరీష్ రావు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే పుట్టమధు చేసిన వ్యాఖ్యలు అనుచితమని, ఆయన జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మడుపు మోహన్, అంజనీ ప్రసాద్, వరాల నర్సింగం, కాంరెడ్డి రాంరెడ్డి, దండి రవీందర్, నెల్లి నరేష్, షెహన్షా, ఎల్లారెడ్డి, హనీఫ్, ఖలీల్, బషీర్ తదితరులు పాల్గొన్నారు. హరీష్ రావు ఆరోపణలు అసత్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరిపై భోగ శ్రావణి విమర్శ



**జగిత్యాల, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: జగిత్యాల అభివృద్ధి అంశంపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని, కేంద్ర విద్యాలయ స్థల కేటాయింపును అడ్డుకోవడం ప్రజలకు నష్టం చేస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల కమల నిలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ, అధికారిక కార్యక్రమాల్లో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమని విమర్శించారు. కోరుట్ల పట్టణం––జగిత్యాల అభివృద్ధి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని, వాలంటరీ స్థలంలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై కలెక్టర్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ 2.0 పథకం కింద మంజూరైన నిధులతో పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని, యావర్ రోడ్ విస్తరణపై కొత్త కొలతల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటానని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజంగా ధైర్యం ఉంటే ప్రజల మధ్య తిరగాలని సవాలు చేశారు. బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, సిరిపురపు శ్రీనివాస్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, దూరిశెట్టి మమత, ఓడ్నాల రమేష్, గుండేటి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజకీయ బాగోతాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని భోగ శ్రావణి హెచ్చరించారు.

## డబ్బు విలువ తెలిసిన
# యువతే దేశానికి ఆస్తి

నేటి సమాజంలో డబ్బు మనిషి జీవితానికి కీలకమైన ఆధారం. విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం, కుటుంబ అవసరాలు అన్నింటికీ డబ్బు అవసరం. అయితే యువతలో ఖర్చు ధోరణి పెరిగిపోతూ, సంపాదన కంటే విలాసాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తోంది. సోషల్ మీడియా ప్రభావంతో ఖరీదైన వస్తువులు కొనుగోలు చేయడం, అవసరం లేకపోయినా ఖర్చు చేయడం అలవాటుగా మారింది. దీనివల్ల అప్పుల బారిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతి రూపాయి వెనుక తల్లిదండ్రుల శ్రమ, రైతు కష్టం, కార్మికుడి చెమట దాగి ఉంటుందని యువత గుర్తించాలి. పొదుపు అలవాటు భవిష్యత్తుకు భద్రత. ఉద్యోగం కోల్పోయినా, అనారోగ్యం వచ్చినా, అత్యవసర పరిస్థితుల్లో పొదుపు చేసిన డబ్బు ఆధారం అవుతుంది. చిన్న మొత్తాలతో ప్రారంభించిన పొదుపు కాలక్రమేణా పెద్ద మొత్తంగా మారుతుంది. అప్పుల సంస్కృతి ప్రమాదకరం. అవసరం లేని ఖర్చుల కోసం అప్పులు చేయడం కుటుంబ జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. విద్యార్థి దశ నుంచే ఆర్థిక



విద్య అవసరం. బడ్జెట్ తయారీ, బ్యాంకింగ్, పెట్టుబడులపై అవగాహన కల్పిస్తే యువత భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోగలరు. తల్లిదండ్రులు పిల్లలకు డబ్బు విలువను నేర్పించాలి. ప్రతి కోరిక తీర్చడం కంటే ఖర్చు, పొదుపు, ఆదాయం గురించి అవగాహన కల్పించాలి. చిన్న వయసులోనే బాధ్యతాయుతమైన ఖర్చు అలవాటు పెంపొందించాలి. ఆర్థిక చైతన్యం ఉన్న యువతే కుటుంబానికి బలం, సమాజానికి ఆదర్శం, దేశానికి ఆస్తి. డబ్బు విలువను గుర్తించి పొదుపు, క్రమశిక్షణ, ఆర్థిక ప్రణాళిక అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తు సురక్షితమవుతుంది. డబ్బు విలువ తెలిసిన యువతే దేశాభివృద్ధికి పునాది.

**వ్యాసకర్త**
**ఎం.వెంకటేశం**
**నీలగిరి ఎక్స్ప్రెస్ రిపోర్టర్**



# ఆశా వర్కర్లకు స్థిర వేతనం కల్పించాలి
**- పీడిశెట్టి రాజు**



**హుస్నాబాద్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేసి, ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు. ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని, అయితే వారికి సరైన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లక్ష్మి, స్వర్ణలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్లకు న్యాయమైన వేతనం కల్పించాలని పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు.

# గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది
**- ఎమ్మెల్యే సత్యనారాయణ**



**గన్నేరువరం, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండలం గోపాలపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్, సీసీ రోడ్డును మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో వంటగదుల నిర్మాణం వల్ల మధ్యాహ్న భోజన కార్యక్రమం మరింత మెరుగైన వాతావరణంలో జరుగుతుందని, సీసీ రోడ్డు నిర్మాణం వర్షాకాలంలో ఇబ్బందులను తొలగించి రాకపోకలు సులభతరం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో రామయ్య, సర్పంచ్ సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు అలువాల కోటి, మాతంగి అనిల్, సునిల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సత్యనారాయణ స్పష్టం చేశారు.

# జూన్ 20న జాతీయ లోక్ అదాలత్

**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జూన్ 20న కరీంనగర్ జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టానికి సంబంధించిన కేసులు, బ్యాంకు మరియు చిట్ ఫండ్ కేసులు ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడతాయి. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన వారు సంబంధిత పోలీసులను సంప్రదించాలని ఆమె సూచించారు. జూన్ 20న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకునే అవకాశం కల్పించబడనుంది.

# గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



**కరీంనగర్ రూరల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల గ్రామ శివారులోని మామిడి తోటలో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వయసు సుమారు 35––40 సంవత్సరాల మధ్య ఉండే ఈ వ్యక్తి ఎర్రటి టీ షర్ట్, నీలి రంగు షార్ట్ ధరించి మృతదేహంగా కనిపించాడు. దుర్వాసన రావడంతో గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎండ కారణంగా శరీరం కుళ్లిపోయినట్లు గుర్తించారు. స్థానికులు అతను ఈ ప్రాంతానికి చెందినవాడికాదని, ఒడిశా రాష్ట్రానికి చెందినవాడై ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. గ్రామస్తుల సహాయంతో శవాన్ని క్రిందికి దించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని ఈ వ్యక్తి గురించి సమాచారం ఉన్నవారు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీఐ కోరారు. గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య ఘటనతో గ్రామంలో కలకలం రేగింది.

# విశ్వకర్మ కార్మికుల ఆత్మహత్యలు బాధాకరం
**- కొత్తపెల్లి సత్యనారాయణ**



**హుస్నాబాద్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిగురుమామిడి మండలంలో విశ్వకర్మ వర్గానికి చెందిన కార్మికులు అప్పుల భారంతో వరుసగా ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరమని అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ వృత్తులకు ఆదరణ తగ్గిపోవడం, ఉపాధి అవకాశాలు లేకపోవడం, ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం అందకపోవడం వల్ల విశ్వకర్మలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం సమాజానికి ఆందోళన కలిగించే విషయం అని అన్నారు. సుందరగిరి గ్రామానికి చెందిన సిలుముల విష్ణుచారి, ముడిమాణిక్యం గ్రామానికి చెందిన శ్రీరాముల వీరాచారి మృతిపట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పరిషత్ డిమాండ్ చేసింది.

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన బండి సంజయ్



**తిమ్మాపూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వయంగా సహాయం చేశారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న సమయంలో ప్రమాదాన్ని గమనించిన ఆయన వెంటనే స్పందించి, గాయపడిన వారిని తన పోలీస్ పైలెట్ వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మానవతా దృక్పథంతో బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవడంతో స్థానికులు ఆయనను అభినందించారు.ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన బండి సంజయ్‌పై ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## అనుమతి లేని ప్రైవేట్ కళాశాలలను మూసివేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్



**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలో అనుమతి లేకుండా నడుస్తున్న జూనియర్ కళాశాలలను తక్షణమే మూసివేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.డీఈఓ ఆంజనేయరావుకు వినతిపత్రం అందజేసిన అనంతరం జిల్లా కార్యదర్శి సంద గణేష్ మాట్లాడుతూ, ఒకే క్యాంపస్ పేరుతో అనేక బ్రాంచీలు నడుపుతున్న కళాశాలలపై విచారణ జరిపి గుర్తింపును రద్దు చేయాలని కోరారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యంపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తూ, సమస్య పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్, అభిలాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.అనుమతి లేని కళాశాలలను మూసివేయకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని యుఎస్ఎఫ్ఐ హెచ్చరించింది.

## పాఠశాలలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**సిద్ధిపేట, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు సిద్ధిపేట అర్బన్ మండలంలోని ఇమాంబాద్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించకపోవడంపై ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రభుత్వ ఆదేశాలను విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇమాంబాద్ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంటగదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, తాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే లక్ష్యమని కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

## నూతన ఆర్టీసీ బస్సు సేవలు




**చొప్పదండి జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దశాబ్దాలుగా రవాణా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న తిప్పయిపల్లి, మల్కాపూర్, మల్లాపూర్ గ్రామాల ప్రజల కల నెరవేరింది.మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం బుధవారం నూతన ఆర్టీసీ బస్సు సేవలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గ్రామ ప్రజలతో కలిసి కొంతదూరం ప్రయాణించిన ఆయన, నియోజకవర్గంలో రవాణా సదుపాయం లేని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ బస్సు కరీంనగర్ నుండి బయలుదేరి గంగాధర, మల్లాపూర్, మల్కాపూర్, తిప్పయిపల్లి మీదుగా వేములవాడ వరకు ప్రయాణించనుంది.గ్రామ ప్రజల రవాణా సమస్యలు తొలగించేందుకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభమయ్యాయి.

## సమృద్ధిగా యూరియా నిల్వలు

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రస్తుత వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాలో 18,750 మెట్రిక్ టన్నుల యూరియా, అంటే 4,12,511 బస్తాలు నిల్వలో ఉండి, యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రతి వారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌తో పాటు ఇతర కంపెనీల నుంచి యూరియా నిల్వలు జిల్లాకు చేరుతున్నాయని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తోందని, ఎల్‌నినో ప్రభావంతో విత్తనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేసి మరో రెండు మూడు రోజుల్లో తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా పకడ్బందీగా సరఫరా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఈర్ల సురేందర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ భూసెంటిల్‌మెంట్స్‌లో పాల్గొంటున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈర్ల సురేందర్‌పై జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుక్క శ్రావణ్‌కుమార్ కోరారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు కుటుంబ సభ్యులపై ఈర్ల సురేందర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులకు హాజరు కాకుండా ఇతర కార్యకలాపాల్లో పాల్గొనడం సమంజసం కాదని, ప్రజల పన్నులతో జీతం పొందుతూ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం తగదని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ చేశారనే ఆరోపణలతో పాటు, ఎంపీటీసీగా పనిచేసిన కాలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆరోపణలను సమగ్రంగా విచారించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని శ్రావణ్‌కుమార్ కోరారు.ఈర్ల సురేందర్‌పై చర్యలు తీసుకోవాలని శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు.

## దళితులపై దాడులను అరికట్టాలని హెచ్చరిక



**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న దళితులపై దాడులను అరికట్టాలని, నిందితులపై కేసులు నమోదు చేయాలని లేకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని దళిత సంఘాల నేతలు హెచ్చరించారు.పెద్దపల్లి పట్టణంలోని మూన్ ఫంక్షన్ హాల్‌లో పాటకుల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గాలపై దాడులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం, యంత్రాంగం స్పందించడం లేదని విమర్శించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయానికి బోనాలు తీసుకెళ్లిన దళితులపై దాడి చేసిన ఘటనలో ఇప్పటివరకు కేసులు నమోదు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.బాధితులపై కౌంటర్ కేసులు నమోదు చేయడం అన్యాయమని, పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడం లేదని నేతలు మండిపడ్డారు. ఈ నెల 26న జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 59 దళిత కులాల నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్, డీసీపీకి వినతిపత్రాలు సమర్పించిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే పదివేల మంది దళితులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మామిడిపల్లి బాపన్న, కోటగిరి పాపయ్య, కల్లెపల్లి అశోక్, రామిల్ల శారద, మహేష్‌బాబు, రామలక్ష్మి, పోతుల ప్రవీణ్, ఉండేంటి ప్రభాకర్, బొల్లం లక్ష్మణ్, మల్యాల నరసింగ, వ్యాసల చిరంజీవి, జిల్లాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. దళితులపై దాడులను అరికట్టకపోతే తీవ్ర ఉద్యమం చేపడతామని నేతలు హెచ్చరించారు.

## ఆన్లైన్లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష విజయవంతం - డీఈఓ

**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో జూన్ 16 నుంచి 22 వరకు జరుగుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)--2026ను ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు డీఈఓ ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.బుధవారం ఉదయం 6 పరీక్ష కేంద్రాల్లో 1298 మంది అభ్యర్థుల్లో 939 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం 6 కేంద్రాల్లో 1298 మందిలో 1079 మంది హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు.టెట్--2026ను ఆన్లైన్ విధానంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని డీఈఓ స్పష్టం చేశారు.

## బడిబాట కార్యక్రమంలో ఉచిత పుస్తకాల పంపిణీ



**కరీంనగర్ రూరల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న బడిబాట -- మనబడి, మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను మేయర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాల్లో ముందంజలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బండి సంజయ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యతో పాటు క్రమశిక్షణను అలవరచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మేయర్ స్పష్టం చేశారు.

## ఎలగందల్ బ్రిడ్జి పనులు సత్వరమే పూర్తి చేయాలని గంగుల డిమాండ్



**కరీంనగర్ రూరల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలగందల్ పాత రోడ్డు బ్రిడ్జి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు.బ్రిడ్జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, 2016 రేట్లకు అనుగుణంగా కాకుండా ప్రస్తుత ధరల ప్రకారం ఎస్టిమేట్లు రివైజ్ చేయాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ద్వారా 90 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించామని, బ్రిడ్జి పూర్తయితే కరీంనగర్--ఎలగందల్, కరీంనగర్--సిరిసిల్ల మధ్య 9 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు.ఈ బ్రిడ్జి పూర్తయితే ప్రాంతం టూరిస్ట్ స్పాట్‌గా మారుతుందని, వాకింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2025లో పూర్తి కావాల్సిన పనులు ఇంకా నిలిచిపోయాయని విమర్శించారు.బావుపేట వద్ద రోడ్లు పాడై వాహనదారులు ఇబ్బంది పడుతున్నా కేంద్ర, రాష్ట్ర పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసిన సర్పంచ్ ఆంజనేయులను అభినందిస్తూ, పాత నిధులను సద్వినియోగం చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సూచించారు. రాబోయే రెండు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోతే ప్రభుత్వ వైఫల్యాలపై రోజుకో ప్రాజెక్ట్ వద్ద నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఎలగందల్ బ్రిడ్జి పనులను తక్షణమే పూర్తి చేయాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

## చేగుర్తి గ్రామ శివారులో పేకాట రాయుళ్లు అరెస్ట్

**కరీంనగర్ రూరల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:చేగుర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.చెట్ల పొదల్లో మూడు ముక్కల పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితులు నారాయణరావుపల్లెకు చెందిన కొమ్ము మల్లేశం, గొట్టం శ్రీనివాస్, చేగుర్తికి చెందిన కూకట్ల లక్ష్మణ్, మూల వెంకటేష్, పొన్నం రవి, గుంటూరుపల్లెకు చెందిన బజ్జీల శ్రీనివాస్ అని పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి రూ.18 వేల 100 రూపాయలు, మూడు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు.అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నారు.

## అధికారులకు ప్రత్యేక శిక్షణ శిబిరం



**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం అమర్‌చంద్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ శిక్షణలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మాస్టర్ ట్రైనర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు.

## బాలసదన్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో శ్రీరామ టాకీస్ సమీపంలో నిర్వహిస్తున్న బాలసదన్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి (ఇంచార్జ్) కాళిందిని తెలిపారు. అనాథలు, విడిచిపెట్టబడిన వారు, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న 6 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు, సంరక్షకులు, సంబంధిత అధికారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం 6300398362 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అనాథ బాలికలకు ఆశ్రయం కల్పించేందుకు బాలసదన్‌లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన విజయరమణ రావు



**పెద్దపల్లి, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించిన సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య, ఓదెల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రితో విప్ విజయరమణ రావు చర్చించారు.

## గంజాయి కేసులో నలుగురు అరెస్టు - గంజాయి స్వాధీనం

**కరీంనగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వావిలాలపల్లి ప్రాంతంలోని నిర్మానుష్య ప్రదేశంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పట్టుకుని విచారించగా, వారి వద్ద సుమారు 100 గ్రాముల గంజాయి లభ్యమైంది. పంచుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయి ఎక్కడి నుండి తెచ్చారు, ఎవరికి విక్రయించేందుకు ప్రయత్నించారు అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి కేసులో నలుగురు అరెస్టు, దర్యాప్తు కొనసాగుతోంది.

## చిలకా నగర్‌లో ట్రాఫిక్ జామ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

**ఉప్పల్/చిలకా నగర్, జూన్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



వేసవి సెలవులు ముగిసి స్కూలు, కాలేజీలు పునఃప్రారంభం కావడంతో రహదారులపై హడావిడి పెరిగింది. విద్యార్థులు విద్యాలయాలకు చేరుకోవడానికి బయలుదేరిన సమయంలో చిలకా నగర్ చౌరస్తా వద్ద ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, స్కూలు--కాలేజీ బస్సులు రద్దీని మరింత పెంచుతున్నాయి. అత్యవసర సేవల వాహనం 108 కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉప్పల్ రింగ్ రోడ్డు మూసివేయడం, నో ఎంట్రీ సమయంలో భారీ వాహనాలు ఈ రహదారులను ఎంచుకోవడం ప్రధాన కారణాలుగా స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఒక ట్రాఫిక్ పోలీస్ అధికారిని నియమించాలని కోరుతున్నారు.

## తీదేడు గ్రామానికి నూతన 20 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**దేవరకొండ జూన్ 17. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపడా అందడం లేదని, గ్రామంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అదనంగా 20 వేల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతు...ప్రస్తుతం గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, వేసవి కాలంలో నీటి అవసరాలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా మరియు సరిపడా తాగునీరు అందించేందుకు అదనంగా 20 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్,మెరిక శంకరయ్య,సందె దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**దేవరకొండ,జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన వసతులను పరిశీలించి, భోజనం నాణ్యత ఎలా ఉందని రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**దేవరకొండ, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



నల్లగొండ జిల్లా చందంపేట మండలం పెద్దమూల గ్రామంలో ఓ యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ (26) మంగళవారం కూలి పనులు ముగించుకుని ఇంటికి వచ్చి బట్టలు ఆరేస్తుండగా, ఇంటి పైకప్పు నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తీగకు తాకి కరెంట్ సరఫరా అయింది. తెలియని అరుణ్ ఒక్కసారిగా షాక్‌కు గురై స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతడు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు, తల్లిదండ్రులతో జీవనం సాగిస్తున్నాడు. అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామస్థులు విద్యుత్ శాఖ, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నారు.

## అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ.

**కుత్బుల్లాపూర్ జూన్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో మహేష్, మరలింగ, హర్భజన్, పవన్ డబల్ బెడ్ రూమ్ హౌస్ కైసర్ నగర్ సరిత మరియు వారి మిత్ర బృందం మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా పదోన్నతి పొందిన ఎంపీవో రత్నాకర్ రావు

**ఖానాపూర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా పనిచేస్తున్న రత్నాకర్ రావుకు పదోన్నతి లభించింది. బుధవారం నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయనను అదిలాబాద్ జిల్లాకు ఎంపీడీవోగా కేటాయించారు. రత్నాకర్ రావు ఖానాపూర్ పట్టణానికి చెందినవారు. జూనియర్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్‌గా, అనంతరం ఎంపీవోగా విధులు నిర్వహించారు. స్థానికునికి ఎంపీడీవో పదోన్నతి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రత్నాకర్ రావు పదోన్నతితో ఖానాపూర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉచిత పుస్తకాల పంపిణీ కీలకం

**- సర్పంచ్ సంతోష్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇస్లాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థులకు సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ జోడు విజయ నవీన్ బుధవారం ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం ఉచిత పుస్తకాలు అందిస్తున్నదని, తల్లిదండ్రులు పిల్లలను పనికి కాకుండా బడికి పంపాలని సూచించారు. చదువుతోనే యువకులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు లంబడి జయరాం, జమాల రాజు, కొండాపురం సరిత, విలేజ్ సెక్రటరీ కల్పన తదితరులు పాల్గొన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉచిత పుస్తకాల పంపిణీ కీలకమని సర్పంచ్ సంతోష్ రెడ్డి అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన విద్య

**- శ్రీధర్ నాయక్**



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులెందుకు దండగ.. అంగన్వాడీ కేంద్రాలు ఉండగా' అనే నినాదంతో 'అమ్మమాట – అంగన్వాడీ' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ.. 3ఏళ్లు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు ఉచితంగా యూనిఫాంలు కూడా ఇస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, హంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు రాము

**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి.. అని అభ్యర్థిస్తే సాయం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు. ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రయాన్ బోర్డుకు చెందిన గుండ్లపల్లి పద్మ నర్సింహా కుమార్తె విజయ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ లోని ప్రవైట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము బుధవారం బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెడిసిన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మంగళపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య అనారోగ్యానికి గురై బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము బాధితుడు చంద్రయ్యను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట శ్రీను నాయక్, నూతన గంటి భాస్కర్, వెంకటేష్, ప్రేమ్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పోషకాహారంతో పిల్లల్లో ఎదుగుదల

- సర్పంచ్ శ్రీను నాయక్



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సమీకృత పోషకాహారంతో పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని సర్పంచ్ శ్రీను నాయక్ అన్నారు. ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గ్రామంలో బుధవారం 'అమ్మ మాట.. అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల్లో గ్రహణ శక్తి, ప్రేరణ, ఆటల ద్వారా మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు దోహదపడుతాయని వివరించారు. మూడేళ్ల పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని అందిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేశ్వరి మోహన్, వార్డు సభ్యులు సరిత ధన్ రాజ్, అంగన్వాడి సూపర్వైజర్ అనిత, టీచర్లు అలివేలు, ఉపాధ్యాయురాలు సంతోష, పంచాయతీ కార్యదర్శి యాదగిరి మరియు, ఆయా వర్కర్ దర్జీ మరియు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం ప్రజారోగ్యానికి పునాది

- మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజల ఆరోగ్యానికి పారిశుధ్యం పునాది అని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు సాయి నగర్ కాలనీ, గుర్రం గుట్ట కాలనీలో పారిశుధ్య పరిస్థితి, పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శునకాల స్వైరవిహారం.. భయాందోళనలో జనం



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలను గ్రామ సింహాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఓ వైపు వానరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కుక్కల స్వైరవిహారంతో అడుగుతీసి అడుగు పెట్టలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పిల్లలు, మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కుక్కలు గుంపులుగా ఏర్పడి వీధుల్లో తిరుగుతూ, జనాల్లో వణుకు పుట్టిస్తున్నాయి. కాగా మండలంలోని ఓ గ్రామంలో నాలుగు రోజుల కిందట పిచ్చి కుక్క స్వైర విహారం చేసి ఒకే రోజు ఐదుగురిని కరిచి గాయపర్చింది. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు కుక్కల బెడదను నివారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## యరగండ్లపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



**మర్రిగూడ, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. "కలిసి చదువుదాం -- కలిసి ఎదుగుదాం" అనే లక్ష్యంతో చిన్నారులు అమ్మవారి పటానికి ముందు స్లేటుపై అక్షరాలు రాసి విద్యాభ్యాసం ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, "అక్షరాభ్యాసం వల్లే జీవితంలో వెలుగులు నింపుతాయి, జ్ఞానం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు సమాజంలో గౌరవం, అవకాశాలు కల్పిస్తుంది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు"అక్షరాభ్యాసం మన హక్కు -- మన బాధ్యత" అని చదువు అవసరాన్ని చాటిచెప్పారు.

# కరువు ఛాయలు... రైతుల్లో ఆందోళన

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం భయం



**ఎలిగేడు, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను గమనిస్తుంటే కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయి. ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నైరుతి రుతుపవనాల గమనాన్ని మార్చేయడంతో వర్షపాతం తగ్గిపోతోంది. వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి వర్షాధార పంటలకు భారీ ముప్పు ఉందని నిపుణులు చెబుతున్నారు. రుతుపవనాలు బలహీనపడటంతో భూగర్భజలాలు అడుగంటే రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎలిగేడు మండలంలో వర్షాధార సాగుపై ఆధారపడిన రైతులు ఆందోళనలో ఉన్నారు. పెట్టుబడులు పెట్టి పంట వేసిన తర్వాత వర్షాలు పడకపోతే ఆర్థిక నష్టాలు తప్పవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. నీటి లభ్యతను బట్టి పంటలు వేసుకోవాలని సూచించారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**నంద్యాల, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం నంద్యాల ఇండోర్ స్టేడియం ఆవరణలో యోగా సాధన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. యోగా నిపుణుల సూచనల మేరకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, "యోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతిరోజూ యోగా తప్పనిసరి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగాభ్యాసం చేశారు. యోగాంధ్ర--2026 విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ బడిలో కూతురిని చేర్పించిన సర్పంచ్



**ఆమనగల్లు, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచేందుకు ఆమనగల్లు మండలం శెట్టిపల్లి సర్పంచ్ జంగమ్మ వెంకటయ్య దంపతులు తమ కుమార్తెను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చేర్పించారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత వసతులు ఉన్నాయని.. తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు పిలుపునిచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎంతో అభినందించారు.

## వేద పండితుడు రంగనాథ శర్మకు ఘన సన్మానం



**షాద్‌నగర్, జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రధాన అర్చకులు రంగనాథ శర్మ అలియాస్ వాసు అయ్యగారుకు వాసవి కన్యకాంబ కిట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ఆయనకు, ఆయన సతీమణికి శాలువా కప్పి సన్మానించారు. "గత 20 సంవత్సరాలుగా అమ్మవారికి నిత్యం అర్చనాభిషేకాలు చేస్తూ ఆర్యవైశ్యుల మండలానికి ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న పండితుడు రంగనాథ శర్మ" అని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సరాపు అనంతలక్ష్మి, కాల్వ భాగ్యలక్ష్మి, కుంచం జ్యోతి, గోదే శశికళ, పలబట్ల మేఘమాల, ఆకుల విజయలక్ష్మి, మల్లిపెద్ది మాధవి, ఉప్పల జమున, గుడుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిని స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గ్రామీణ యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ మరో కీలక ముందడుగు వేసింది. భవిష్యత్ ఉద్యోగ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్న కృత్రిమ మేధస్సు , సమాచార సాంకేతికత రంగాల్లో కల్వకుర్తి యువతను తీర్చిదిద్దేందుకు అమెరికాకు చెందిన ప్రముఖ సాంకేతిక సంస్థ ఇండోఫాంట్ గ్లోబల్ ఐఎన్సీతో భాగస్వామ్యం ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, రాబోయే ఐదేళ్లలో కనీసం 5,000 మంది యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏఐ , ఐటీ, డేటా అనలిటిక్స్, డిజిటల్ టెక్నాలజీస్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవలేదని, అయితే సరైన శిక్షణ, మార్గదర్శకత్వం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన అవకాశాల లేమితో అనేక మంది యువత వెనుకబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన







నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తున్నామని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, డిజిటల్ టూల్స్ వినియోగం, ఫ్రీలాన్సింగ్, రిమోట్ వర్క్ అవకాశాలు, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. "ప్రస్తుత డిజిటల్ యుగంలో ఒక గ్రామంలో ఉన్న యువకుడు కూడా ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు సేవలు అందించే స్థాయికి ఎదగగలడు. సరైన నైపుణ్యాలు ఉంటే అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాలను సాధించవచ్చు" అని రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు అత్యంత అవసరమైన టెక్నాలజీ ఆధారిత నైపుణ్యాలను అందించడం ద్వారా కల్వకుర్తిని లి"స్కిల్ అండ్ టెక్నాలజీ హబ్"లిగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇండోఫాంట్ గ్లోబల్ ఐఎన్సి వ్యవస్థాపకుడు, సీఈఓ ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించేందుకు తమ సంస్థ ఐక్యత ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ యువతకు చేరవేయడం ద్వారా వారి భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు ఇండోఫాంట్ గ్లోబల్ ఐఎన్ ప్రతినిధుల బృందం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈ వ్యవహారం ఇంకెంత కాలం కొనసాగుతుంది?

-అఖిలేష్ యాదవ్



**లక్నో: జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)లో భారీ చీలక వస్తుందన్న ఉత్తరప్రదేశ్ మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ వ్యాఖ్యలపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఈ వ్యవహారం ఇంకెంత కాలం కొనసాగుతుంది? అని ప్రశ్నించార. బీజేపీ గతంలో అనేక పార్టీలలో చీలికలు తెచ్చిందని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. 'మీకు అన్నం పెట్టేవారి భాషనే మీరు మాట్లాడతారు' అని రాజ్‌భర్‌పై మండిపడ్డారు.కాగా, ఎస్పీ ప్రతినిధి మనీష్ సింగ్ కూడా మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ వ్యాఖ్యలపై స్పందించారు. తమ పార్టీపై వ్యాఖ్యానించే ముందు తన సొంత సామర్థ్యాలను ఆయన అంచనా వేసుకోవాలని సూచించారు. 'సమాజ్‌వాదీ పార్టీ గురించి మాట్లాడే ముందు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ ముందుగా తన సొంత రాజకీయ బలాన్ని, సామర్థ్యాలను బేరీజు వేసుకోవాలి. మీ పార్టీలోని మొత్తం కార్యకర్తలు, నాయకుల సంఖ్య.. మా పార్టీలోని ఒకే ఒక్క బ్లాక్‌లో ఉన్న కార్యకర్తలు, నాయకుల సంఖ్యతో సమానం కూడా కాదు' అని అన్నారు.

# అంతరిక్షయాత్రకు సిద్ధమవుతున్న అనిల్ మేనన్



**న్యూఢిల్లీ జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇండో–అమెరికన్ వ్యోమగామి అనిల్ మేనన్ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్నారు. అనిల్ జూలై 14న ప్రారంభం కానున్న అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు ఆయన మరో ఇద్దరు వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికినాతో కలిసి వెళ్లనున్నారు. వారు 240 రోజులపాటు కక్ష్యలో గడపనున్నారు. జూన్ 22న అనిల్ మేనన్ ఇంటర్వ్యూలు ఇస్తారని నాసా వెల్లడించింది. భారత్, ఉక్రెయిన్ తల్లిదండ్రులకు జన్మించిన అనిల్ మేనన్ అమెరికాకు చెందిన పౌరుడు. 2021లో ఆయన వ్యోమగామిగా ఎంపికయ్యారు. 2024లో 23 ఆస్ట్రోనాట్ క్లాస్ గ్రాడ్యుయేట్ అయ్యారు. అంతకుముందు హార్వర్డ్ నుంచి న్యూరోబయాలజీలో బ్యాచిలర్ డిగ్రీ, స్టాన్‌ఫోర్డ్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్, మెడికల్‌లలో మాస్టర్ డిగ్రీలను అందుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన వ్యోమగామిగానే కాకుండా ఎమర్జెన్సీ మెడిసిన్ ఫిజీషియన్, మెకానికల్ ఇంజినీర్, అమెరికా స్పేస్‌ఫోర్స్ కర్నల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వ్యోమగామి కాకముందు అనిల్ మేనన్ నాసా ఎక్స్‌పెడిషన్ ఫ్లైట్ సర్జన్‌గా పనిచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని వ్యోమగాములకు సహకరించేవారు. 2021లో నాసా తన వ్యోమగాముల బృందంలో అనిల్‌ను ఎంపిక చేసింది. రెండేళ్ల శిక్షణ తర్వాత 2024లో ఆయన వ్యోమగామిగా పట్టభద్రుడయ్యారు. నాటి నుంచి కక్ష్యలోకి తన మొదటి అంతరిక్ష యాత్ర కోసం సిద్ధమవుతున్నారు.

# ఉత్తర కాశ్మీర్‌లో కుంభవృష్టి..

-పలు ఇండ్లు ధ్వంసం..

-సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు



**న్యూఢిల్లీ జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉత్తర కాశ్మీర్‌లోని పలు ప్రాంతాలను భారీవర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. అక్కడి బందిపోరా జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురుస్తోంది. గురేజ్ కంట్రోల్ పరిధి, తులైల్ వ్యాలీలో ఉన్న తార్టెయి కిలో అనే గ్రామంలో బుధవారం ఉన్నట్లుండి కుండపోత వర్షం కురిసింది. మేఘ విస్ఫోటనం కారణంగా ఈ ప్రాంతంలో ఒక్కసారిగా భారీ వర్షం నమోదైంది.దీంతో స్తానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి ఆగకుండా కురుస్తున్న ఈ వర్షం కారణంగా అక్కడ వరదలాంటి పరిస్థితి ఏర్పడింది. పైగా అనూహ్య వర్షం కావడంతో వర్షం నీటికి వ్యర్థపదార్థాలు కొట్టుకుపోతున్నాయి. కొన్ని చోట్ల రోడ్లపై పేరుకుపోయాయి. పలు చెట్లు కూలిపోగా, పదుల సంఖ్యలో ఇండ్లు ధ్వంసమయ్యాయి. వందల ఎకరాల్లో వ్యవసాయ భూములు నీట మునిగాయి. ఈ వర్షం కారణంగా ఆందోళన చెందిన పిల్లలతోసహా స్తానికులు ఇండ్లను విడిచిపెట్టి సురక్షిత, ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపోయారు. కొందరు తమ పెంపుడు జంతువుల్ని కూడా వెంట తీసుకుని వెళ్లారు. అయితే, ప్రస్తుతానికి ప్రజలంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించారు. అయితే, జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో కుంభవృష్టి కురవడం సాధారణం. ఇటీవలి కాలంలో ఇది ఐదోసారి. గత జూన్ 4న బతోయ్ పర్వత ప్రాంతంలో కూడా కుండపోత వర్షం కురిసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు ఇలా అనేక చోట్ల కుంభవృష్టి కురిసింది. అయితే, ఈ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

# భక్తి, శక్తి, విశ్వాసానికి చిరునామా.. శ్రీ మహాశక్తి దేవాలయం





**-16వ వార్షికోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం**

**-ఉత్తర తెలంగాణ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా మహాశక్తి క్షేత్రం**

కరీంనగర్ నగర నడిబొడ్డున చైతన్యపురిలో వెలసిన శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. భక్తి, శక్తి, సంప్రదాయాల సమ్మేళనంగా రూపుదిద్దుకున్న ఈ దివ్యక్షేత్రం ఈ నెల 19న తన 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోనుంది. ఈ సందర్భంగా ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడుతూ భక్తులను ఆహ్వానిస్తోంది. జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కర్త, కర్మ, క్రియగా రూపుదిద్దుకున్న ఈ ఆలయం నేడు వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక నిలయంగా మారింది.

**త్రిశక్తుల దివ్య దర్శనం**

ఈ ఆలయ విశిష్టత ఒకే ప్రాంగణంలో శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరడమే. జగజ్జనని శ్రీచక్ర సంచారిణిగా వెలసిన అమ్మవారు భక్తులకు దివ్య దర్శనం ఇస్తుంటారు.

మహాదుర్గాదేవి ధైర్యాన్ని, రక్షణను ప్రసాదిస్తే.. మహాలక్ష్మి ఐశ్వర్యం, సౌభాగ్యాన్ని అనుగ్రహిస్తారు. మహాసరస్వతి జ్ఞానం, విద్యా విజయాలకు కారకురాలిగా భక్తుల పూజలు అందుకుంటారు. అందుకే ఈ క్షేత్రాన్ని "త్రిశక్తుల నిలయం"గా భక్తులు భావిస్తారు.

**భక్తుల కొంగుబంగారంగా అమ్మవారు**

కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శిస్తుంటారు. మనసారా మొక్కుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని, కుటుంబ సౌఖ్యం, వ్యాపారాభివృద్ధి, విద్యా విజయాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.



ప్రశాంతమైన వాతావరణం, శాస్త్రోక్త పూజలు, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే ఆలయ పరిసరాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి.

**వైభవంగా జరిగే ఉత్సవాలు**

శ్రీ మహాశక్తి ఆలయంలో నిత్యం కుంకుమార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. అయితే దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ అవతారాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బతుకమ్మ సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు, దాండియా నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

**భవానీ దీక్షలకు కేంద్ర బిందువు**

విజయవాడ తర్వాత భవానీ మాలధారులకు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం పేరుగాంచింది. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడ భవానీ మాలలు ధరించి అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. ఇరుముడి, పడి పూజలు ఘనంగా నిర్వహించడం ఆలయ ప్రత్యేకత.

**ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవ**

ఈ ఆలయం కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా వేదికగా నిలుస్తోంది. అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భారీ ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించింది. ప్రతి నెల సంకష్ట చతుర్థి పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోంది.

**ఆవిర్భావం నుంచి ఆధ్యాత్మిక కేంద్రంగా...**

2010 జూన్ 17న ప్రారంభమైన ఈ మహిమాన్విత ఆలయం అప్పటి మున్సిపల్ కార్పొరేటర్, ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మించబడింది. హంపి పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్ఠాపన, ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది.

వేడుకలకు సర్వం సిద్ధం ఈ నెల 19వ తేదీన జరగనున్న 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, మహా హోమాలు, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు. భక్తి విశ్వాసాలకు ప్రతీకగా, త్రిశక్తుల కరుణాకటాక్షాలకు నిలయంగా, ఉత్తర తెలంగాణ ఆధ్యాత్మిక పటంలో చిరస్థాయిగా నిలిచిన శ్రీ మహాశక్తి దేవాలయం నిత్యం భక్తజన హృదయాల్లో వెలుగులు నింపుతోంది.

**వ్యాసకర్త**
**దేవిశెట్టి నవీన్ కుమార్**
**కరీంనగర్**



# ఝార్ఖండ్‌లో ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై పెట్రోల్ బాంబు దాడి..

**తీవ్రంగా ఖండించిన బాబూలాల్ మరాండీ**

**న్యూఢిల్లీ జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఝార్ఖండ్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై పెట్రోల్ బాంబు దాడి జరిగింది. ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై మంగళవారం అర్ధరాత్రి 12.36 గంటల సమయంలో ఈ దాడి జరిగింది. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డైంది. ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఆర్ఎస్ఎస్ ఆఫీసుకు సమీపంలోకి కారుతోపాటు బైకుపై వచ్చారు. కొంతదూరంలో తమ వాహనాల్ని ఆపేసి, ఆఫీసు వద్దకు నడుచుకుంటూ వచ్చారు.ఆఫీస్ వద్దకురాగానే రెండు పెట్రోల్ బాంబులు తీసి, వాటిని వెలిగించి విసిరేశారు. అయితే, ఒక పెట్రోల్ బాంబు గాల్లోనే పేలిపోయింది. మరోటి పేలకుండానే కిందపడిపోయింది. దీనిలోని పెట్రోల్ అంతా ఒలికిపోయింది. దీంతో ఈ ఘటనలో ఎలాంటి



నష్టం సంభవించలేదు. సాధారణంగా పెట్రోల్ బాంబుల పేలుడుతో మంటలు భారీగా అంటుకుంటాయి. కానీ, ఈ బాంబులు సరిగ్గా పేలకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో అక్కడ శాంతి భద్రతల వ్యవస్థపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఝార్ఖండ్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత బాబూలాల్ మరాండీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను తేలిగ్గా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని ఆయన సూచించారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉండే అవకాశం ఉందన్నారు. భారీ దాడికి దీన్ని సన్నాహక పరీక్షగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటనపై కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత సంజయ్ సేథ్ స్పందించారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. యెల్లో నెంబర్ ప్లేట్ కలిగిన ట్యాక్సీతోపాటు బైకులమీద వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడ్డట్లు ఆయన తెలిపారు. ఘటన జరిగిన సమయంలో ఆఫీసులోపల అనేక బైకులు పార్క్ చేసి ఉన్నాయని, లోపల సిబ్బంది కూడా ఉన్నారని తెలిపారు. బాంబులు పేలి ఉంటే భారీ ప్రమాదం జరిగేదన్నారు. రాంచీలో అల్లర్లు సృష్టించేందుకే ఈ దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు

# ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

**ఉమ్మడి వరంగల్, జూన్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరంగల్ ప్రసిద్ధి చెందిన భద్రకాళి దేవాలయంలో బుధవారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం వైభోగంగాజరిగింది .పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శంకర భారతి స్వామి చేతుల మీదుగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించిన అనంతరం 53 అడుగులు ఎత్తైన ధ్వజస్తంభాన్ని భారీ క్రేన్




సాయంతో ప్రతిష్టించారు .ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిరిసిపోయింది .జై భద్రకాళి అంటూ భక్తులు శరణు ఘోష చేస్తూ అమ్మవారికి భక్తి ప్రపత్తులు సమర్పించారు. దేవస్థానంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పటిష్ట ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# బిజినెస్

## పసిడి ప్రియులకు ఊరట
# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు..

**హైదరాబాద్,**
గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న బంగారం ధరలు బుధవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ విలువలో మార్పుల కారణంగా దేశీయంగా పసిడి ధరల్లో కొంత మేర క్షీణత నమోదైంది. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంతో పాటు దేశవ్యాప్తంగా బుధవారం బంగారం మరియు వెండి ధరలు ఏ విధంగా ఉన్నాయో కింద చూద్దాం.

**బుధవారం బంగారం ధరలు (22 క్యారెట్లు 24 క్యారెట్లు)**



22 క్యారెట్ల బంగారం (ఆభరణాల బంగారం):
బుధవారం మార్కెట్‌లో 10 గ్రాముల (తులం) 22 క్యారెట్ల బంగారం ధరపై సుమారు రూ. 150 నుండి రూ. 200 వరకు తగ్గుదల కనిపించింది. దీంతో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో (హైదరాబాద్, విజయవాడ) 10 గ్రాముల ధర సుమారు రూ. 66,500 నుండి రూ. 67,000 మధ్య ట్రేడ్ అవుతోంది.

24 క్యారెట్ల బంగారం (ప్యూర్ గోల్డ్):
అదేవిధంగా, అత్యంత స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు రూ. 72,550 నుండి రూ. 73,100 మధ్య కొనసాగుతోంది.

**గమనిక:** పైన పేర్కొన్న ధరలు మార్కెట్ అంచనాల ప్రకారం ప్రాథమికంగా ఇవ్వబడినవి. స్థానిక జ్యువెలరీ దుకాణాల్లో వీటికి అదనంగా జీఎస్టీ మరియు మేకింగ్ ఛార్జీలు (తయారీ కూలి/తరుగు) వర్తిస్తాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఒకసారి స్థానిక ధరలను సరిచూసుకోవడం మంచిది.

**వెండి ధర కూడా డౌన్..**
బంగారంతో పాటే వెండి కూడా బుధవారం స్వల్పంగా కిందకు దిగివచ్చింది. దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధరపై సుమారు రూ. 300 నుండి రూ. 500 వరకు తగ్గుదల నమోదైంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర సుమారు రూ. 91,500 నుండి రూ. 92,500 మధ్య కొనసాగుతోంది.

## మరోసారి లాభాల్లో స్టాక్ మార్కెట్లు..
### -340 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలబాటలో నడుస్తున్నాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ ఇన్వెస్టర్లు లాభపడ్డారు. బుధవారం బీఎస్‌ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ రెండూ లాభాల్లోనూ ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 347.14 పాయింట్లు పెరిగి 77,155.62 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు పెరిగి 24,085.70 వద్ద ముగిశాయి. నిఫ్టీ మైక్రోక్యాప్ 250 షేర్లు 1.09 శాతం, నిఫ్టీ ఆటో షేర్లు 0.62 శాతం నష్టపోయాయి.అయితే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 2.11 శాతం లాభపడింది. ఉదయం నుంచి ట్రేడింగ్ లాభాలబాటలోనే నడిచింది. బీఎస్‌ఈ30 సూచీలో భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, టాటాస్టీల్, ఎటర్నల్, టైటాన్, ఇన్ఫోసిస్ లాభాలు పొందగా, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, ఏసియన్ పెయింట్స్, అల్ట్రా సిమెంట్, మారుతి షేర్లు నష్టపోయాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒక దశలో 18 శాతం లాభపడగా, చివరకు 16 శాతం లాభంతో ముగిసింది. అలాగే, టాటా మోటార్స్ ప్యాసింజర్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఒక దశలో 10 శాతం నష్టపోగా, చివరకు 8.10 నష్టంతో ముగిసింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి. ఈ రోజు బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అలాగే, ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 4329 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత రూపాయి 1.2 శాతం బలపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.52గా ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం, చమురు ధరలు తగ్గడం మార్కెట్‌లో సానుకూల ఫలితాలకు కారణమైంది. అలాగే, వడ్డీ రేట్లపై అమెరికాకు చెందిన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈరోజు తీసుకోనున్న నిర్ణయంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.

**అత్యంత చౌక ధరకే విమాన ప్రయాణం..**
**బేసిక్ ఫేర్ ఆప్షన్ వచ్చేసింది..**

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. సామాన్య, మధ్యతరగతి ప్రజల కోసం అత్యంత తక్కువ ధరకే విమాన టికెట్లను అందించనున్నట్లు తెలిపింది. దేశీయ విమానాల్లో ఈ ఆఫర్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బేసిక్ ఫర్ ఫ్యామిలీ ఆప్షన్ ప్రవేశపెట్టింది. అయితే ఆఫర్‌లో కాంప్లిమేటరీ భోజన సదుపాయం అందుబాటులో ఉండదు. కేవలం టీ, కాఫీ ఫండ్ పానీయాలు మాత్రమే అందిస్తారు. ఈ ఆఫర్ కింద కేవలం ఎకానమీ క్లాస్‌లో మాత్రమే ప్రయాణించడానికి వీలుంటుందని ఎయిరిండియా స్పష్టం చేసింది. ఇక దీంతో పాటు వేల్యూ, క్లాసిక్, ఫ్లెక్స్ టికెట్ల ఆప్షన్లను కూడా ప్రయాణికులు ఎంచుకోవచ్చని పేర్కొంది.

ఆ ప్లాన్లు కొనసాగింపు



క్లాసిక్, ఫ్లెక్స్, వేల్యూ ఆప్షన్లు ఎంచుకుంటే కాంప్లిమెంటరీ భోజనంతో పాటు ఇతర ప్రయోజనాలు అన్నీ ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని రూట్లలో ఇది అందుబాటులో ఉంటుంది. ప్రయాణికుల నుంచి వచ్చే స్పందన చూసిన తర్వాత ఛార్జీల కొనసాగింపు ఉండనుంది. అయితే ఈ చౌక ప్లాన్ ఎంపిక అనేది స్వచ్ఛంధంగా ఉంటుందని, ప్రయాణికులు తమ నిర్ణయం మేరకు ఆప్షన్ ఎంచుకోవచ్చని తెలిపింది. బేసిక్ ఫేర్ ఆప్షన్‌తో పాటు ప్రస్తుతం ఉన్న క్లాసిక్, ఫ్లెకస్, వాల్యూ ప్లాన్లు కొనసాగుతాయని ఎయిరిండియా చెప్పుకొచ్చింది.

ఫుడ్ బుక్ చేసుకోవచ్చు..
బేసిక్ ఫేర్ ఆప్షన్ కింద 15 కిలోల చెక్ ఇన్ బ్యాగేజీ, 7 కిలోల కేబిన్ బ్యాగేజీ అనుమతి ఉంటుందంది. అయితే ప్లాన్ ఎంచుకున్నవారు విడిగా ఫుడ్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణానికి 24 గంటల్లోపు బుకింగ్ చేసుకునే అవకాశం అందుబాటులో ఉంది. ఈ బేసిక్ ప్లాన్ కింద వెజ్, నాన్ వెజ్, జైన్, డయాబెటిక్ మీల్స్ అందుబాటులో ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది.ఎంత చెల్లించాలనే విషయంలో కస్టమర్లకు పూర్తి అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ బేసిక్ ఫేర్ ఫ్యామిలీ ఆప్షన్ తీసుకొచ్చారు. ఇక ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించేవారిపై భారాన్ని తగ్గించేందుకు ఈ టికెట్లు ఉపయోగపడతాయని స్పష్టం చేసింది. సామాన్యులకు కూడా విమాన ప్రయాణానికి అందించడంలో ఈ ప్లాన్ ఉపయోగపడుతుందని ఎయిరిండియా తెలిపింది. ప్రయాణికులు ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోవాలని సూచించింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు.అయితే ఈ



మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు.ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.

# అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరపున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు.ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరపున 200వ అప్పీయరెన్స్ ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్



ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరొస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది.మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు.అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్ స్పష్టం చేసింది.

# స్పోర్ట్స్

## అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం



ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు. అఫ్గాన్-ఏ బౌలర్లలో ఫరిదూన్, అబ్దుల్లా అహ్మద్‌జై , ఫర్మనుల్లా రెండేసి వికెట్లు తీయగా.. జహీర్ ఖాన్ ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం అఫ్గానిస్థాన్-ఏ 36.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. బహీర్ షా(52 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫైసల్(56 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 46) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో నిశాంత్ సింధు(4/31)తో పాటు యశ్ ఠాకూర్(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కంబోజ్, విప్రజ్ నిగమ్, సూర్యాన్ష్ షెడ్గే, అనుకుల్ రాయ్ తలో వికెట్ తీసారు. ఈ ముక్కోణపు సిరీస్‌లో 4 మ్యాచ్‌ల్లో 2 గెలిచిన భారత్ మెరుగైన రన్‌రేట్‌తో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీలంక-ఏ, అఫ్గానిస్థాన్-ఏ మధ్య జరిగే ఆఖరి మ్యాచ్ ఫలితంతో ఈ సిరీస్ ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలనుంది. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్-ఏ ఓడితే భారత్-ఏ, శ్రీలంక-ఏ ఫైనల్లో తలపడనున్నాయి. అఫ్గానిస్థాన్-ఏ గెలిస్తే.. మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లకు ఫైనల్ బెర్త్ దక్కనుంది. భారత్‌కు మెరుగైన రన్‌రేట్ ఉన్న నేపథ్యంలో ఫైనల్ బెర్త్ ఖరారు అయింది.